జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం19 అక్టోబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## బీసీ ఉద్యమం ఇక్కడితో ఆగదు

తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యం అయిందో..
బీసీ రాజ్యాధికారం కూడా సాధ్యం అవుతుంది.
యాచించే దగ్గర కాదు పాలించే దగ్గర ఉంటాం.
ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్య ఉద్యమాలు చేద్దాం.
మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.



వివరాలు 8లో..




# బంద్ సక్సెస్

- బంద్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే యాదయ్య
- ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపిన బిసి జేపీసీ నాయకులు వివిధ పార్టీల నాయకులు

చేవెళ్ల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు రాజకీయ పార్టీలు ఇచ్చిన బంద్ చేవెళ్ల మండల కేంద్రంలో సక్సెస్ అయింది. శనివారం ఉదయం బీసీ జేఏసీ నాయకులు వివిధ పార్టీల నాయకులు ర్యాలీ నిర్వహించి దుకాణాలను బంద్ చేయించారు. ఉదయం నుంచి బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు ముందుగానే సెలవులను ప్రకటించుకున్నాయి. బంద్ నిరసన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బీసీ జేఏసీ నాయకులు,

5లో..

## రాజకీయంగా బీసీలు ఎదగాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన
కల్పిస్తూ 9వ షెడ్యూల్ చేర్చింది
కేంద్ర ప్రభుత్వం తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు చట్ట సవరణ చేయాలి
-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
పార్టీలు, సంఘాలకు అతీతంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీసీ బంద్ విజయవంతం
బీసీ రిజర్వేషన్ల కోసం రాజేంద్రనగర్ లోని అరంగర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ధర్నా

5లో..



## బైక్ లు ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తున్న నేరస్తుడు అరెస్ట్

- ఘరానా నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న చందానగర్

4లో..



## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న 3000 మంది

### -ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 154 పూర్తి చేసుకుంది. 154 వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 3000 వేల మంది పాల్గొన్నారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బంద్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మక్త మహబూబ్పేట్ బిసి బంద్ లో పాల్గొన్న బీజేపీ నేతలు గుండు గణేష్ ముదిరాజ్.మియాపూర్ ఎన్నికల్లో 42 శాతం రీజన్వేషన్ కల్పించాలని కోరుతూ అన్నీ బీసీ సంఘాల వారి పిలుపులో బాగంగా శనివారం రోజు మియాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ బిజెపి నాయకులు బీసీ బంద్ కు మద్దతుగా డివిజన్ పరిధిలోని పలు పాఠశాలలను, వ్యాపార సముదాయాలను మూసివేయించారు. బీసీలకు దక్కాల్సిన వాటా దక్కే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. బీసీలకు వాటా ఇవ్వకుండా వారి ఆటలు సాగవని, ఇప్పుడు బీసీల్లో చైతన్యం వచ్చిందని, దాన్ని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదన్నారు. మేమెంతో మాకు అంత అనే స్థాయిలో వాటా దక్కించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జె. శ్రీను,రాము తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి లో బంద్ ప్రశాంతం ..

### బోయినపల్లి బీసీ బంద్ కార్యక్రమం లో నిరసన తెలుపుతున్న జంపన ప్రతాప్ తో వివిధ పార్టీ ల నాయకులూ ..



**బోయినపల్లి, అక్టోబర్ 18. (ప్రజాజ్యోతి):** బీసీ రాష్ట్ర బంద్ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్ ప్రాంతాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. న్యూ బోయినపల్లి అంబేద్కర్ చౌరస్తా లో శనివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లార్పించారు. అనంతరం న్యూ బోయినపల్లి, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్ ప్రాంతాల్లో బీసీ నాయకులతో కలిసి షాపులు మూయించారు. వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. బీసీ లకు కేంద్రప్రభుత్వము రిజర్వేషన్ అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుడు ప్రభుగుప్తా, అరుణ్ యాదవ్, బండి శ్రీనివాస్, సాయిబాబా యాదవ్, కరణ్ సింగ్, సత్యనారాయణ, యాదగిరి, మధు, ముకేశ్ యాదవ్, వరప్రసాద్, వాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధనలో కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యార్థుల ఘనత

### -విజయవంతంగా కెఎల్ఎస్ఏటీ-2, క్యాన్‌సాట్, కెఎల్‌జేపీసీ ఉపగ్రహాల ప్రయోగం



**హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :** విద్యార్థుల ఆధ్వర్యంలో అంతరిక్ష సాంకేతికత, పరిశోధనలో కొత్త మైలురాయిగా, కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ (కెఎల్ఈఎఫ్) విద్యార్థులు రూపొందించిన మూడు ఉపగ్రహాలను కెఎల్ఎస్ఎటి–2(2యూ క్యూబ్ సాట్), కె.ఎల్.జె.సి(లైట్ వెయిట్ పికో బెలూన్ శాటిలైట్) కాన్సట్(4యూ మోడ్యూల్) విజయవంతంగా ప్రయోగించిందని కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ చాన్సలర్ ఇంజి కొనేరు సత్యనారాయణ శనివారం నగరంలో విడుద ల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘట్టం విశ్వవిద్యాలయం స్వదేశీ అంతరిక్ష సాంకేతికత, పరిశోధనలో ఉన్నతత సాధించాలనే లక్ష్యానికి చారిత్రాత్మక ముద్ర వేసిందన్నారు. విద్యార్థుల ఉపగ్రహ ప్రాజెక్ట్‌లో భాగంగా రూపొందించిన ఈ కార్యక్రమాన్ని ఆర్.ఎఫ్, మైక్రోవేవ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లోని కె.ఎల్.ఎస్.ఎ.టి టీమ్ ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర విజ్ఞాన సాంకేతిక మండలి( ఏపీకాస్ట్), రెడ్‌వింగ్(రెడీయింగ్) సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రవ ానికి ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణ రాజు, భూపతి రాజు శ్రీనివాస వర్మ, కేంద్ర ఉక్కు, భారి పరిశ్రమల శాఖ రాష్ట్ర మంత్రి కొనేరు సత్యనారాయణ, కేఎల్ఈఎఫ్ అధ్యక్షులు, చాన్సలర్ హాజరె ైనట్లు తెలిపారు. కేఎల్ సాట్ మిషన్ డైరెక్టర్ డా.కె.చ.కావ్య, అపీకాస్ట్ మెంబర్ సెక్రటరీ డా.కె.సరత్ కుమార్ మార్గదర్శకత్వంలో 34 మంది విద్యార్థుల బృందం ఈ ప్రాజాెక్ట్‌ను విజయవంతం చేయడంలో నిరంతరం శ్రమించిందని చెప్పారు. ప్రాజెక్ట్ రూపకల్పన, అభివృద్ధి, ప్రయోగం, రికవరీ వరకు ప్రతిదశలో వారు స్వయంగా పాల్గొన్నాట్లు తెలిపారు.

# చేవెళ్లలో బంద్ సక్సెస్

### - బంద్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే యాదయ్య
### - ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపిన బిసి జేఏసీ నాయకులు వివిధ పార్టీల నాయకులు





**చేవెళ్ల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు రాజకీయ పార్టీలు ఇచ్చిన బంద్ చేవెళ్ల మండల కేంద్రంలో సక్సెస్ అయింది. శనివారం ఉదయం బీసీ జేఏసీ నాయకులు వివిధ పార్టీల నాయకులు ర్యాలీ నిర్వహించి దుకాణాలను బంద్ చేయించారు. ఉదయం నుంచి బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు ముందుగానే సెలవులను ప్రకటించుకున్నాయి. బంద్ నిరసన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బీసీ జేఏసీ నాయకులు, బిజెపి సిపిఐ బిఆర్ఎస్ నేతలు ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బిసి బిల్లును ఆమోదింప చేయాలని కోరారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 9 వ షెడ్యూల్లో చేర్చి బిజెపి పార్టీ ఆమోదం తెలపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేదాకా పోరాటం ఆగదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కసిరే వెంకటేష్, రామగౌడ్, గుండాల రాములు, టేకులపల్లి శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం, పీఏసీఎస్ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామస్వామి, భాజపా మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, ఆంజనేయులు, మాజీ ఎంపీపీ బాల్ రాజ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, యూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్, దవల్గారి గోపాల్ రెడ్డి, సిహెచ్ వెంకటేష్, తెలుగు శ్రీనివాస్, దండు సత్యం,పడాల రాములు, సత్యనారాయణ, కుమార్, పడాల ప్రభాకర్, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ లో కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇవాళ తెరిచి ఉండగా తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు,సంఘీభావం తెలపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సిబ్బందిని కోరిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ...రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీ లకు చట్టసభలలో,విద్యా, ఉద్యోగాలలో 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు గురించి తెలంగాణ బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నాము కావున శనివారం సెలవు ఇప్పిస్తున్నాము అందరు యథావిధిగా రోజు ఎలా అయితే ఇంటికి చేరుకుంటారో అలాగే క్షేమంగా ఇల్లు చెరుకోవాలి అని విద్యార్థులకు కొమిరిశెట్టి సాయిబాబా సూచించారు.ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, ఆంజమ్మ ,రాజు ముదిరాజ్,నాగపురి అశోక్ యాదవ్,రమేష్ గౌడ్,అజయ్ గౌడ్ ,బాలమణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# "బీసీ బంద్ ప్రశాంతం"

**- బీసీ రిజర్వేషన్లకు అడ్డంకి బీజేపీ వైఖరే -**

**తోటకూర వజ్రేష్ యాదవ్.**




**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** బీసీ రిజర్వేషన్లు అమలుకు కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీయే అడ్డంకి అని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ శనివారం చేపట్టిన బీసీ బంద్ లో ఉప్పల్ డిపో వద్ద నిర్వహించిన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రాజకీయ ప్రాదాన్యతనిచ్చి రాజకీయంగా ప్రోత్సహించడం కోసం బీసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచి జీవో నెంబరు 9 ని విడుదల చేశారని కానీ దానికి చట్టబద్ధత కల్పించి బీసీల పక్షాన నిలబడాల్సింది పోయి దానికి అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు చేస్తుందని ఎద్దేవా చేశారు.బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి ఉప్పల్ డిపో వరకు నిర్వహించిన ర్యాలీలో బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్,మహిళ అధ్యక్షురాలు ఎన్ ఎన్ కే దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

**- బిసి 42 శాతం రిజర్వేషన్ల కోసం ఉప్పల్ డిపో ముందు బంద్.**




**మేడిపల్లి(ప్రజా జ్యోతి):** ఉప్పల్ బస్ డిపో ఎదురుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మరియు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరాజులు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడానికి నిరసనగా బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోకి షెడ్యూల్ 9లో లో చేర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ బందును నిర్వహించడం జరిగినది. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో నిర్వహిస్తున్నామని ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకం అన్నారు. దేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు రిజర్వేషన్ల కేసులో బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారని, పిటిషన్లు వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ కేసు రాజ్యాంగ పరంగా బలంగా ఉందన్నారు రాజ్యాంగంలోని 243- డి- 6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్వహించే అధికారం ఉందని కాబట్టే జీవో జారీ చేశారని తెలియజేశారు. రానున్న రోజుల్లో బీసీ రిజర్వేషన్ల కోసం ఇంకా ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి జే లక్ష్మి మండల సహాయ కార్యదర్శులు సిహెచ్ మాధవి, జి నాగరాజు డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి దండు రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే ఎం యు మండల కార్యదర్శి అధ్యక్షులు కే మహాలక్ష్మి%ఆ% బి ఐలయ్య మండల కౌన్సిల్ సభ్యులు నరసమ్మ, ఇస్తారి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జేఏసీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ బంద్ సక్సెస్



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు బీసీల పోరాటం ఆగదని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలంగాణ రాష్ట్ర జేఏసీ బీసీ వడ్డెర సంఘం అధ్యక్షుడు ఎత్తరి భీమ్ రాజ్ డిమాండ్ చేశారు. బీసీ సంఘాల జేఏసీ బంద్ పిలుపునందుకొని తెలంగాణ జేఏసీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హయత్ నగర్ మండల ధర్నా చౌక్ నుండి విజయవాడ జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే భిక్ష కాదని, విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించవలసిందేనని వారు నినదించారు.ఈ సందర్భంగా ఎత్తరి భీమ్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లేనిపక్షంలో తమ సత్తా చాటి చెబుతామన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం బిసి బంద్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ బిల్లు ఆమోదానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు తెలియజేయాలన్నారు, విద్యా ఉద్యోగ వృత్తి సామాజిక మొదలైన రంగాలలో బీసీలను అణగదొక్కడానికి వేస్తున్న ఎత్తుగడలను బీసీ బిడ్డలందరూ గమనిస్తున్నారన్నారు. అనంతరం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు పారంద స్వామి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అత్యధికంగా వెనుక పడ్డ బీసీ కులాలకు 52 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాజ్యాంగంలో పొందుపరిచారని,నాటి పాలకులు దానిని తొక్కిపెట్టి కేవలం 20 శాతమే అమలు చేశారని మండిపడ్డారు. శనివారం నిర్వహించిన బంద్ గ్రాండ్ సక్సెస్ అయిందని ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర రవీందర్ మాట్లాడుతూ బీసీల న్యాయపరమైన హక్కుల కోసం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేరలేదు అన్నారు. బీసీల అత్యధిక జనాభా కోటి 76 లక్షలు ఉండగా ఎన్నికల సమయంలో వారి ఓట్లు కావాలి కానీ వారు గద్దెనెక్కడానికి పనికిరారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ బీసీ వడ్డెర సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంది గొట్టి ఎల్లయ్య, రాష్ట్ర నాయకులు దేరంగుల కృష్ణ,తాటి ఎల్లయ్య, లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**బాలాపూర్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని బాలాపూర్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు జంగయ్య అన్నారు. శనివారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో పెద్దింటి కవిత, ఇబ్రహీం రీచల్, కొంగర పెంటమ్మ, గిల్లా కవిత, చిత్రం యాదమ్మ అను ఐదుగురికి అదనంగ మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఆయన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకు వరం లాంటిదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ప్రజల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీరుడి శ్రీరాములు, శ్రీధర్, ఉషశ్రీ ,శివకుమార్, బీఎంసీ అధికారి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కప్పాటి ఆంజనేయులు, ఎర్ర సురేందర్,బొర్ర రమేష్, దొబ్బ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు చేయూత అభినందనీయం

**- ఖానాపూర్ జడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపల్ నీరజ**

**- విద్యార్థులకు నోట్ పుస్తకాలు దుప్పట్లు పంపిణీ చేసిన కొత్త కాపు నరసింహా రెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):**ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు దాతలు చేయూత అందించడం అభినందనీయమని ఖానాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ అన్నారు. శనివారం గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి కొత్త కాపు నరసింహ రెడ్డి విద్యార్థులకు నోటు పుస్తకాలు దుప్పట్లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. కొత్త కాపు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తను ఇదే పాఠశాలలో చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని తెలిపారు.పాఠశాల భవనానికి రంగులు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి జనార్దన్ రెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బేకర్స్ ఫన్ ఆధ్వర్యంలో 'దీవాళీ డిలైట్స్' సంబరాలు




**హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :** దీపావళి సందర్భంగా 'దీవాళీ డిలైట్స్' పేరుతో బేకర్స్ ఫన్ ఆధ్వర్యంలో శనివారం తెల్లాపూర్లోని బేకర్స్ ఫన్ ఆధ్వర్యంలో వినూత్నంగా చేసిన సంబరాలకు కొల్లూరు సర్కిల్ ఎస్హెచ్ఓ గణేష్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పిల్లలకు టపాసులు పంచిపెట్టినట్లు బేకర్స్ ఫన్ వ్యవస్థాపకులు శేషు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీపావళిని పిల్లలు, పెద్దలు అంతా సురక్షితంగా చేసుకోవాలని, పండుగ సరదాతోపాటు పిల్లల సంరక్షణ కూడా ముఖ్యమన్న విషయాన్ని పెద్దలు గుర్తుంచుకోవాలని గణేష్ పటేల్ పిలుపునిచ్చారని చెప్పారు. క్రికెట్ మ్యాచ్లలో చూపించే తరహాలో ఈ సేఫ్ క్రాకర్స్ ఉంటాయని, ఇవి కేవలం కాంతిని ఇవ్వడం తప్ప ఎలాంటి నష్టం కలిగించవని బేకర్స్ ఫన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దీపావళి వారాంతం అంతా అంటే శని, ఆది, సోమ వారాల్లో తమ బేకర్స్ ఫన్ ఔట్లెట్లలో అన్ని రకాల కేకులు, ఇతర పదార్థాలపై పది శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రకటించారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల శబరిమలై పాదయాత్ర

- 6 వ రోజు జోగులాంబ గద్వాల్ జిల్లా చేరుకున్న స్వాముల పాదయాత్ర
- స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన నక్క లక్ష్మీ మల్లేష్ గౌడ్ దంపతులు



**చేవెళ్ల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర విజయవంతంగా కొనసాగుతుంది. అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి వరకు పాదయాత్ర ప్రారంభించారు. శనివారం అయ్యప్ప స్వాముల పాదయాత్ర ఆరో రోజు జోగులాంబ గద్వాల జిల్లాకు చేరుకుంది. అయ్యప్ప స్వాములకు పటాన్చెరువు మండలం సంగారెడ్డి జిల్లా కేసారం గ్రామానికి చెందిన నక్క లక్ష్మీ మల్లేష్ గౌడ్ దంపతులు స్వయంగా బిక్ష వండి వడ్డించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అన్నదాన ప్రభువు కుటుంబ సభ్యులకు శ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అయ్యప్ప దీక్షపరులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందవాడ గ్రామానికి చెందిన కుమార్, స్వప్న రాజు, లావణ్య, కావ్య శ్రీ వెంకటేష్, పెద్ద మంగళారం గ్రామానికి చెందిన అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి బిసి తెలంగాణ బంద్ సంపూర్ణం...




**బోయిన్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** బీసీ సంఘాల ఐక్య వేదిక ( జేఏసీ) ఆధ్వర్యంలో బీసీ కులాలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం తెలంగాణ వ్యాప్తంగా బంద్ ప్రకటించారు. బంద్‌కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశం మేరకు, ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తో పార్టీ కార్యాలయం నుండి హాస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నిరసనలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, చౌరస్తాలో స్థానిక నాయకులతో కలిసి బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన పల్లి రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, జనరల్ సెక్రటరీ హరినాథ్, కర్రే జంగయ్య, మట్టి శ్రీను, నాగేష్ ముదిరాజు, రాజు గౌడ్, కుమ్మరి బాలరాజు, మహిళా అధ్యక్షురాలు లలితా, గడ్డం నర్సింగరావు, బుర్రి యాదగిరి, గణేష్, పిట్ల రాజు, ఖదీర్ భాయ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్. పోచయ్య, సీనియర్ నాయకుడు బాలరాజు, డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# బైక్ లు ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తున్న నేరస్తుడు అరెస్ట్

- ఘరానా నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న చందానగర్ పోలీసులు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** ఇంటి తాళాలు పగలగొట్టి ఇండ్లల్లో దొంగతనాలు మరియు బైకు దొంగతనాలు చేస్తున్న ఘరానా నేరస్తుడిని పట్టుకొని కేసులను చేదించిన చందానగర్ పోలీసులు. ఇంటి తాళాలు పగులగొట్టి వరుసగా ఇండ్లలో దొంగతనాలు,బైకు దొంగతనాలు చేస్తున్న జిన్నారం గ్రామం, మరికల్ మండలం,నారాయణ్ పేట్ జిల్లాకు చెందిన అలవాటు పడిన ఘరానా నేరస్తుడు అయిన ముద్దంగి భీమేష్ ను తేదీ 18.10.2025 నాడు చందానగర్ పోలీసువారు పట్టుకొని తమదైన శైలిలో విచారించగా చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి యందు ఒక ఇంటి దొంగతనం (02) మోటార్ సైకిళ్ళు, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగత‌నం, మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే రోజు (02) ఇంటి దొంగతనాలు, చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగతనం మరియు హయాత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్ ను దొంగతనం (మొత్తం (08) దొంగతనాలు) చేసినట్లు అంగీకరించినాడు. నేరస్తుడి నుండి ప్రస్తుతం (02) మోటార్ సైకిళ్ళు, బంగారు (08గ్రాములు), వెండి ఆభరణాలు(200 గ్రాములు), స్వాధీనపరుచు కొని నిందితుడిని రిమాండుకు తరలించటం జరిగినది. ఇతను ఇంతకుముందు మొత్తం (42) కు పైగా కేసులలో జైలుకు పోయినాడు. ఇట్టి నేరస్తుడిని పట్టుకున్న చందానగర్ క్రైమ్ సిబ్బందిని మాదాపూర్ డీసీపీ, మియాపూర్ ఏసీపీ లు అభినందించినారు.

# ఫార్మా రైతుల్ని మోసం చేసినందుకే ఉప ఎన్నికలో పోటీ

- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ రైతులు
- ఎలక్టోరల్ రోల్ ఇవ్వడానికి నిరాకరించిన ఆర్డీఓ
- ఒక్కరోజు గడువుందని చెప్పినా ఆఫీసుకు రాని వైనం
- పోటీ చేయకుండా ఉండేందుకే అడ్డుకుంటున్న కుట్ర
- నామినేషన్ల కట్రపై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం



**యాచారం, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** ఫార్మాసిటీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికల్లో ఫార్మా బాధిత రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్లే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేసేందుకు నాలుగు గ్రామాల్లో నుంచి 12 మంది రైతులు సిద్ధంగా ఉన్నారని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ రైతులు శనివారం చెప్పారు. ఇందుకు అధికారులు సహకరించకపోగా రైతులు నామినేషన్ వేయకుండా అడ్డుకుంటున్నారని స్పష్టం చేశారు. అయితే నామినేషన్ వేసేందుకు ఎలక్టోరల్ రోల్ కోసం ఆర్డిఓ అనంతరెడ్డి గత నాలుగు రోజులుగా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ తప్పించుకుంటున్నారని అన్నారు. నామినేషన్ వేసేందుకు ఒకేరోజు వ్యవధి ఉందని విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్ళామని శుక్రవారం తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారని ఆర్డీవో కార్యాలయానికి వెళితే సిబ్బంది.. ఆర్డీవో రాలేదని చెప్పారన్నారు. కచ్చితంగా రైతులను నామినేషన్లు వేయకుండా కుట్ర చేస్తున్నారని అన్నారు. ఫార్మా భూ సేకరణలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి అటు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లేందుకే నామినేషన్లు వేసే ఆలోచనతో ముందుకెళ్తున్నట్లు రైతులు చెప్పారు. నామినేషన్ వేయకుండా జరిగే కుట్ర పై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఉప ఎన్నికల్లో పోటీ చేయాలనే హక్కు లేకుండా ప్రభుత్వం కుట్ర పన్నిందని అన్నారు. నామినేషన్ అడ్డుకుంటే భవిష్యత్తులో కదం తొక్కుతూ గళం విప్పుతూ ఉద్యమాలను తీవ్రం చేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతం

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,టీపీసీసీ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్,ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం హుడా కేఫ్ గంగారాం రాజీవ్ గాంధీ విగ్రహం నుండి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఎంబిసీ డెవలప్మెంట్ కార్పొరేటర్ చైర్మన్ జెరిపేటి జైపాల్,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్,పూజిత గౌడ్ పాల్గొన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుత గా...బీసీలు ఈ దేశ సామాజిక,ఆర్థిక బలానికి వెన్నెముక అని,వారిని సమాన హక్కులు,అవకాశాలు కల్పించకపోతే నిజమైన సామాజిక న్యాయం సాధ్యం కాదు అని,కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బీసీ సమాజ అభ్యున్నతికి కట్టుబడి ఉందని అన్నారు. బీ సీ రిజర్వేషన్లను పెంచాలని,ప్రభుత్వ ఉద్యోగాలు,విద్యా రంగంలో బీసీలకు సముచిత భాగస్వామ్యం ఇవ్వాలని,బీసీ రిజర్వేషన్ల పెంపు,వర్గీకరణ (వర్గీకరణ) అమలు చేసి రాజకీయాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాం డ్లతో తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు తెలిపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,బిసి సంఘం నాయకులు మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్,రాష్ట్ర సాగర సంఘం అధ్యక్షులు శేఖర్ సాగర్,అనిల్ కుమార్ యాదవ్,వ ుహిపాల్ యాదవ్,లక్ష్మీనారాయణ గౌడ్, మైనారిటీ చైర్మన్ అజీమ్,డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి,మారెళ్ల శ్రీనివాస్,గిరి బాబు,ఆలీ,జహంగీర్,నగేష్ నాయక్,వీరేందర్ గౌడ్,మన్నేపల్లి సాంబశివ రావు,కట్ల శేఖర్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,కరుణాకర్ గౌడ్,పట్వారీ శశిధర్,యలమంచి ఉదయ్ కిరణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్,సౌందర్య రాజన్,శేఖర్ ముదిరాజ్,రవి కుమార్,దయాకర్ యాదవ్,హరికృష్ణ,రామకృష్ణ,ప్రసాద్,సురేష్ గౌడ్,గఫూర్,డిసీసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అభిషేక్ గౌడ్, రామ్ చందర్ యాదవ్, ద్,ఇస్మాయిల్,నవాజ్,జావేద్, గంగల గణేష్ నాయక్,కృష్ణ గౌడ్,సంగారెడ్డి,ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్,తిరుపతి,కావూరి ప్రసాద్,లక్ష్మీనారాయణ,మోహన్ రెడ్డి,ఒబీసీ హరి కిషన్,అయాజ్ ఖాన్,ప్రభాకర్,మల్లేష్,విఘ్నేశ్వర్ రెడ్డి,ధర్మ రెడ్డి,కవిరాజ్,శివ,నర్సింగ్ రావు,నర్సింహ గౌడ్,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి,శ్రీదేవి,డిసిసి ఉపాధ్యక్షురాలు కల్పన ఏకాంత్ గౌడ్,మహిళా నాయకులు భాష్పక నాగమణి,లక్ష్మీ అనిత,శశిరేఖ,శ్రీజ రెడ్డి,జయ,సావిత్రి,పద్మిని,బీసీ సంఘం నాయకులు,శేరి లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేట ర్లు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,లేబర్ సెల్ నాయకులు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరుల ు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా బీసీలు ఎదగాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 9వ షెడ్యూల్ చేర్చింది**
**కేంద్ర ప్రభుత్వం తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు చట్ట సవరణ చేయాలి**
**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**పార్టీలు, సంఘాలకు అతీతంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీసీ బంద్ విజయవంతం**
**బీసీ రిజర్వేషన్ల కోసం రాజేంద్రనగర్ లోని అరంగర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ధర్నా**







**రాజేంద్రనగర్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** రాజకీయంగా బీసీలు ఎదగాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించాలనే లక్ష్యంతో బీసీ సంఘాల ఐకాస ఇచ్చిన తెలంగాణ బంద్‌కు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అపూర్వ మద్దతు లభించింది. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆరంగర్ చౌరస్తాలో జరిగిన ఈ బంద్‌లో రాజకీయ పార్టీలు, సంఘాలకు అతీతంగా అందరూ పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బీసీ సంఘాలకు మద్దతుగా రంగంలోకి దిగారు. ఆయన అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి అరంగర్ చౌరస్తా వద్ద ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాజకీయ రంగంలో కూడా బీసీలు ఎదగాలని ఉద్దేశంతో తీసుకువచ్చారన్నారు. కానీ 42% రిజర్వేషన్కు కేంద్ర ప్రభుత్వం చట్టసావరణ కల్పించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రిజర్వేషన్ల అంశాన్ని శాశ్వతంగా పరిష్కరించేందుకు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి, తక్షణమే చట్ట సవరణ చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం పార్టీలకు అతీతంగా అందరూ ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బంద్‌లో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పక్షాల నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల పిలుపుమేరకు తెలంగాణ బంద్ విజయవంతం

**శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన భాజాపా నేతలు**
**- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):** కామారెడ్డి బి.సి డిక్లరేషన్ పేరుతో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసాధ్యమైన హామీ ఇచ్చి ప్రజలకు చేసిందేమీ లేక ప్రజలు ఎక్కడ ఓటుతో బుద్ధి చెబుతారో అనే భయంతో సాధ్యం కాదని తెలిసిన జి.ఓ డ్రామా కు తెరలేపి, కేంద్ర ప్రభుత్వం పై కావాలని నిందలు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ కపటనాటకాలకు నిరసనగా బి.సి సంఘాలు ఏకమై పిలుపునిచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు హెచ్.సి.యు డిపో వద్ద బీసీ సంఘం నాయకులు శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో బస్సులను బయట పోనివ్వకుండా నిరసన తెలిపిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి బి.సి డిక్లరేషన్ పేరుతో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసాధ్యమైన హామీ ఇచ్చి బి.సి లను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు, 1990 నుండి వివిధ సందర్భాల్లో రిజర్వేషన్లు 50% మించడానికి వీలులేదు అని సుప్రీం కోర్టు 8 సార్లు తీర్పు ఇచ్చిన విషయం తెలిసినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని జి.ఓ పేరుతో డ్రామాకు తెరలేపి బి.సి లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు, కోర్టుకు వెళ్తే స్టే వస్తుందని తెలిసికూడా కామారెడ్డి డిక్లరేషన్ ఎన్నికల హామీలో చేర్చిఅధికారంలోకి వచ్చాక 20 నెలలు సైలెంట్ గా ఉండి, తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశాల నేపథ్యంలో హడావిడి మొదలుపెట్టి %+ూ% ఇచ్చి స్టే ఇస్తారని తెలిసి కూడా డ్రామాలు ఆడారు, విచిత్రం ఏంటంటే ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయలేక రాష్ట్ర బంద్ కు పిలుపు ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ గా గుర్తింపు తెచ్చుకుని చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు, బీసీ లని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దశాబ్దాలుగా మోసం చేస్తునే ఉన్నాయన్నారు, బి.ఆర్.ఎస్ పార్టీ కూడా గతంలో 34 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పింది కదా ఆ జీవో ఏమైందని బి.ఆర్.ఎస్ నాయకులని ప్రశ్నించారు, కేంద్ర ప్రభుత్వం మద్దతిచ్చి, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూన్న మీకు తొమ్మిదో షెడ్యూల్లో ప్రత్యేకంగా ఏ ఒక్క రాష్ట్రానికి ఇవ్వలేదని తెలిసిన కేంద్ర ప్రభుత్వం పై నిందలు మోపే బదులు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ లకి 42 శాతం మంత్రి పదవులు ఇచ్చి నిరూపించుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ యాదవ్, ఆంజనేయులు సాగర్ ,తిరుపతయ్య ,రమేష్, రాజు శెట్టి హనుమంతు నాయక్ ,అరవింద్ ,వెంకటేశ్వర్లు రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



**కేశంపేట అక్టోబర్ 18 ప్రజాజ్యోతి** గ్రామాలన్నీ బాగుపడాలంటే బిజెపి తోట్టే అభివృద్ధి అని బిజెపి మండలం ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి అన్నారు కొన్ని రోజుల క్రితం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్. నాయకులు. కల్వకోలు తిరుపతి పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గారికి 9 రేకుల గ్రామ అభివృద్ధి కోసం ఆమెకు వినతి పత్రం అందజేశారు ఆమె.వెంటనే సానుకూలంగా స్పందించి ఎంపీ అరుణ తొమ్మిది రేకుల గ్రామానికి 2 లక్షల 50 వేల విలువ గల హైమాక్స్ లైట్స్ ని ఎంపీ నిధుల నుండి మంజూరు చేసి ఇప్పించడ౦ జరిగిందని తెలిపారు అదే కాకుండా గ్రామల అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు అని తెలిపారు సానుకూలంగా స్పందించిన ఎంపీ అరుణ గారికి బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపా రు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శివ కుమార్ బూతు అధ్యక్షులు యాదగిరి సురేష్ చాకలి నారాయణ వెంకటయ్య శేఖర్ శీను సుమన్ రెడ్డి జంగయ్య గౌడ్ వెంకటయ్య యాదగిరి రాజు నాగేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వజ్రేష్ యాదవ్ కు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

**మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్**
**జన్మదినం సందర్బంగా ఉద్దెమర్రి విష్ణు శివాలయం లో అన్నదానం**



**శామీర్ పేట్, అక్టోబర్ 18,(ప్రజాజ్యోతి)**మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కు ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయ స్వామి వార్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి గ్రామంలోని శ్రీ విష్ణు శివాలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదానంలో భాగంగా ఈ వారం కూడా అన్నదానం నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పుట్టినరోజు(ఆదివారం) సందర్భంగా ఆలయ చెర్మన్ ఉమామహేశ్వరి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉద్దె మర్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి వెంకటేష్,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జగన్నాథం, నేమురి విష్ణు గౌడ్,పట్టా బాల్ నర్సింహా,పెద్ది వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కిసరి నర్సిములు, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, వేణుగోపాల్, శ్రీకాంత్ గౌడ్,లక్ష్మణ్, భక్తులు పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పక పాటించాలి

### - అసిస్టెంట్ డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ ధనుంజయ రెడ్డి



**శామీర్ పేట్, అక్టోబర్ 18,(ప్రజాజ్యోతి)** ఫైర్ సేఫ్టీ నిబంధనలు ప్రతి దుకాణదారులు తప్పకుండా పాటించాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ ధనుంజయ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. పటాకులు విక్రయించే దుకాణాల వద్ద పటాకులు కాల్చకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. బాణాసంచా దుకాణాల్లో బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని, ఒకవేళ ఎవరైనా పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని అన్నారు. కనీసం 10 మీటర్ల దూరంలో వాహనాలను పార్కింగ్ చేయాలన్నారు. పటాకుల డబ్బాలను, ఇతర కాగితాలను దుకాణాల వద్ద డంప్ చేయకూడదని చెప్పారు. కనీసం రెండు డ్రమ్ముల నీటిని అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. అత్యవసర ఫైర్ సేవలకు 100 కు డయల్ చేయాలని, ఇతర సేవలకు శామీర్ పేట ఫైర్ స్టేషన్ కార్యాలయం మొబైల్ నెంబర్ 8712699398 కు ఫోన్ చేయాలని కోరారు. దీపావళి పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలందరికీ ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతంగా బీసీ బంద్

### 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### -ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్





**శామీర్ పేట్, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)** తెలంగాణ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శనివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి పాఠశాలు,పలు వ్యాపార సముదాయాలను మూసి వేయించి, వీరారెడ్డి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....... బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో జీవో 9 నెంబర్ విడుదల చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకాగా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య కారణంగా చట్టబద్ధత కల్పించకుండా చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి జగన్నాథం, నేమూరి విష్ణు గౌడ్, జెర్రి పోతుల నర్సింలు, వేణుగోపాల్,కిసరి నర్సిములు, కటికల గోపి ముదిరాజ్, కటికల వైద్యనాథ్, పెద్ది వెంకటరెడ్డి, రాజేంద్రప్రసాద్ గౌడ్, లక్ష్మణ్, పట్టా బాల నరసింహ, శ్రీకాంత్ గౌడ్, తిరిపిగళ్ళ జహంగీర్, ఆకుల నాగేష్, ప్రవీణ్ యాదవ్, మర్రి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు చౌద్దరిగూడ మండల కేంద్రంలో బంద్ విజయవంతం

**-బందులో పాల్గొన్న బీసీసీ సేన జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్**

**- ఏకతాటిపైకి వచ్చి గర్జించిన అన్ని కుల సంఘాలు**

**- బీసీలకు 42% శాతం రిజర్వేషన్ పై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు**

**- 42% రిజర్వేషన్ వచ్చేవరకు క్షమించేది లేదు ప్యాట జయ శ్రీకాంత్**







**షాబాద్ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)** తెలంగాణ జేఏసీ ఎస్సీ ఎస్ టి బి సి మైనారిటీ అన్ని కుల సంఘాల వారు మరియు అన్ని రాజకీయ పార్టీల వారు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు బీసీ బంద్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా జాతీయ బీసీ సేన జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీసీ 42% శాతం రిజర్వేషన్ కోసం ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాలో బీసీ సేనకు మద్దతుగా వివిధ పార్టీలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు ఈ ధర్నా కార్యక్రమం షాద్నగర్ బస్ స్టాండ్ అక్కడి నుంచి రాస్తారోకోగా బిసి నినాదాలు చేస్తూ చౌరస్తా లో ర్యాలీగా బయలుదేరి అక్కడి నుంచి స్కూల్స్ కాలేజెస్ మరియు వ్యాపార సముదాయాలు బందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అందరూ మద్దతు తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది భవిష్యత్తులో కూడా ఈ 42 శాతం రిజర్వేషన్ అమలు కొరకు అమలు జరిగే వరకు ఇలాంటి ఉద్యమాలు మరెన్నో నిర్వహిస్తామని జయ శ్రీకాంత్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సేన మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గిరిబాబు నియోజకవర్గం ఉపాధ్యక్షులు గడ్డమీది రమేష్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ ఫరక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ అధ్యక్షుడు రవి కుమార్ యాదవ్ టౌన్ అధ్యక్షురాలు కాటన్ భాగ్యలక్ష్మి ఫరూక్నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి టౌన్ ఉపాధ్యక్షురాలు అరుణ ప్రధాన కార్యదర్శి సరస్వతి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లిలో తెలంగాణ బీసీ బంద్ విజయవంతం




**-డిపోల్లోనే ఆర్టీసీ బస్సులు మూతపడ్డ విద్యాసంస్థలు**

**శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల గుల్మోహర్ పార్క్ సర్కిల్ వద్ద ఓల్డ్ ముంబయ్ హైవే పై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బీసీ నాయకులతో కలిసి వాహనాల రాకపోకలు నిలిపివేసి ధర్నా నిర్వహించారు. అనంతరం గుల్మోహర్ పార్క్ సర్కిల్ నుండి లింగంపల్లి సర్కిల్ వరకు తెలంగాణ బీసీ బంద్ లో భాగంగా పాదయాత్ర చేపట్టారు. అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ తో చందానగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులార్పించారు.అక్కడి నుండి ర్యాలీగా మొదలుకుని న్యూ ముంబై హైవే గుండా చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుని వారికీ పూలమాలలతో నివాళులార్పించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు శేరిలింగంపల్లిలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు,విద్యాసంస్థలు, వ్యాపారవేత్తలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నట్లుగా తెలిపారు. బంద్ ఫర్ జస్టిస్ ను విజయవంతం చేసిన ప్రతి బీసీ జేఏసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఆరంభం మాత్రమే అని తెలంగాణ బీసీ లకు న్యాయం జరిగే వరకు పోరాటం సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, తెలంగాణ బీసీ జేఏసీ నాయకులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మినారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ రామస్వామి, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సీపిఎం కార్యదర్శి శోభన్, జిల్లా సగర సంఘం అధ్యక్షులు శేఖర్, గోపాల్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రాంచందర్ యాదవ్, ఆర్ కే సాయన్న,రాజ్ కుమార్ ముదిరాజ్, సుధాకర్, సురేష్ రాథోడ్, గఫూర్, సయ్యద్ నయీమ్, విజయ్, గణేష్, మల్లేష్ గౌడ్, శశాంక్, పవన్, కుటుంబరావు, మహేష్ చారీ, ఆటో యూనియన్ నాయకులు వహీద్, వెజిటేబుల్ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, వినయ్, సాయి, ప్రసాద్, మహిళలు కుమారి, కళ్యాణి,లక్ష్మి, గౌసియా, ఫాతిమ, శేరిలింగంపల్లి బీసీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల హక్కుల పరిరక్షణ కోసం పార్టీలకతీతంగా అందరూ ఏకం అవ్వాలి

**-42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి విఫలం**

**-బండ్లగూడ జాగిర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, రాముడు యాదవ్**

**- బండ్లగూడ జాగర్ లో నిర్వహించిన బీసీ బంద్ ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** బీసీల హక్కుల పరిరక్షణ కోసం పార్టీలకతీతంగా అందరూ ఏకం అవ్వాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ పిలుపునిచ్చారు.బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ అమలు చేయాలని జరిగిన రాష్ట్ర బంద్ కు బిసి జేఏసీ పిలుపు మేరకు శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ధర్నా నిర్వహించిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి తక్షణమే చట్ట సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం పార్టీలకతీతంగా అందరూ ఏకం అవ్వాలని అన్నారు. బీసీలను మభ్యపెట్టడానికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకమాడుతుందని కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయి అన్నారు. బీసీ ప్రజల ఆత్మగౌరవంతో చెలగాటమాడోద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బీసీ సంఘాల బందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తూ ధర్నాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ ధర్నా నిర్వహించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి బీసీ బంద్ విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్, రవికుమార్, సుధాకర్ గౌడ్, ఉదయ్ గౌడ్, శాంతి నాయక్, శాంతి కుమార్, పెంట యాదవ్, ఉదయ్ గౌడ్,మహేష్, చంద్రశేఖర్, సందీప్, ఇస్మాయిల్, ఇంతియాజ్, శ్యాముల్, సయ్యద్ హాజీ, రాజకుమార్,నరసింహ, కీర్తి కాంత్, యుగంధర్, జావేద్, రాజు, మాలిక్,పెద్ది కుమార్, మహేష్ బండారి, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసి ల బంద్ పిలుపు లో చురుకుగా పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ

**- 42% బీసీ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలి**




**సికింద్రాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తెలంగాణ బిసి బంద్ కు మద్దతుగా డివిజన్ కార్పొరేటర్ సామల హేమ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా సంఘాలు, విద్యాసంస్థలు, వ్యాపార వర్గాలు చురుకుగా పాల్గొన్నారు. సామల హేమ స్వయంగా పర్యటించి కళాశాలలు, పాఠశాలలు, వ్యాపార సంస్థలు, షాపులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "రాష్ట్ర బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ అంతా ఐక్యంగా నిలవాలి. ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలి. ఇది రాజకీయ అంశం కాదు, సామాజిక గౌరవం అస్తిత్వ పోరాటం" అని పేర్కొన్నారు.సామాజిక న్యాయ సాధన కోసం, భవిష్యత్తు తరాలకు న్యాయం దక్కేలా ప్రతి ఒక్కరూ పోరాటంలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ, నాయకులు కరాటే రాజు, కంది నారాయణ, శైలేందర్, రాజేష్, సాయి, సుంకు రామచందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల రాష్ట్ర బంద్ గ్రాండ్ సక్సెస్

**రోడ్డు ఎక్కని ఆర్టీసీ బస్సులు,తెరుచుకొని వ్యాపార దుకాణాలు**

**స్వచ్ఛందంగా బీసీ సంఘాల రాష్ట్ర బంద్ లో పాల్గొన్న వ్యాపారస్తులు**

**ప్రయాణికులు లేక బోసిపోయిన హయత్ నగర్ బస్ స్టేషన్**

**హయత్ నగర్ డిపో కే పరిమితమైన ఆర్టీసీ బస్సులు**



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్18(ప్రజాజ్యోతి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ కు విశేష స్పందన లభించింది. బీసీ సంఘాలు బంద్ కు పిలుపునివ్వడంతో హయత్ నగర్ 1,2 ఆర్టీసీ బస్ డిపోల నుండి ఒక బస్సు కూడా ఎక్కకుండా డిపోలకే పరిమితమయ్యాయి.దీంతో విజయవాడ జాతీయ రహదారి ప్రక్కన హయత్ నగర్ లోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో ప్రయాణికులు బస్ స్టేషన్ ప్రాంగణం అంతా వెల వెల బోయింది.హయత్ నగర్ లో పలు వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులు బీసీ సంఘాల బంద్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసుకున్నాం ం.కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్, టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్ యాదవ్ లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ నినాదాలు చేస్తూ హయత్ నగర్ నుండి ఆటోనగర్ వరకు ర్యాలీ నిర్వహించారు, అనంతరం హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వారు మాట్లాడారు. హయత్ నగర్ 1 బస్ డిపో ప్రాంగణం ముందు సిపిఐ (ఎం ) పార్టీ నాయకులు ధర్నా చేపట్టి అనంతరం భాగ్యలత వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా చోద్యం చూస్తుందన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, జేఏసీ బీసీ వడ్డెర సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు తదితరులు హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పరిస్థితిని సమీక్షించారు.

# వేములవాడ మదన్ మోహన్ పిలుపుతో బిసి ల బంద్ విజయవంతం

**- సికింద్రాబాద్ సహా హైదరాబాద్ పలు ప్రాంతాల లో స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న బీసీలు**





**సికింద్రాబాద్, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ బంద్ పిలుపు మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్ మోహన్ చారి పిలుపును పై సికింద్రాబాద్ నియోజకవర్గంతో పాటు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు బంద్‌లో చురుకుగా పాల్గొని బందును విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మదన్ మోహన్ చారి మాట్లాడుతూ యావత్ తెలంగాణ బీసీ నాయకులు ఐక్యంగా ముందుకు రావడం వల్లే ఈ బంద్ విజయవంతమైంది" అని పేర్కొన్నారు.అలాగే ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలు ఏకమై పోరాడినట్లే, ఇప్పుడు బీసీల రిజర్వేషన్ల సాధన కోసం మనం ఐక్యతతో పోరాడాలి. రిజర్వేషన్ సాధన వరకు మన పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. మదన్ మోహన్ చారి పార్టీలు పక్కకు పెట్టి బీసీ వర్గాల ఐక్యతతో తమ హక్కుల కోసం సమగ్రంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బంద్ విజయవంతం చేయడంలో పాల్గొన్న ప్రతి బీసీ నాయకుడికి, కార్యకర్తకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# బీజేపీ పార్టీ సీనియర్ నేత అల్లడి కరుణాకర్ ను పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**- ఆపద ఉన్న పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది కేంద్రమంత్రి వెల్లడి**



**సికింద్రాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**సికింద్రాబాద్ బీజేపీ సీనియర్ నాయకుడు అల్లాడి కరుణాకర్ అనారోగ్యంతో చికిత్స అనంతరం ఆరోగ్యం మెరుగుపడిన నేపథ్యంలో, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. కరుణాకర్ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్న కిషన్ రెడ్డి, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అల్లాడి కరుణాకర్ కు ఆరోగ్య పరమైన సూచనలు కూడా ఇచ్చారు. కేంద్ర మంత్రి తో పాటు సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు భరత్ గౌడ్, మాజీ అధ్యక్షుడు శ్యాం సుందర్, నాయకులు ప్రకాశ్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నేతలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, పార్టీ బలోపేతం కోసం అందరూ కలసి ముందుకు సాగాలని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## బీసీ హక్కుల కోసం జూబ్లీ బస్ స్టేషన్ ధర్నాకు బయలుదేరిన ఓల్డ్ బోయిన్ పల్లి బీజేపీ నాయకులు, కార్యకర్తలు...

**బిజెపి సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో ధర్నాకు బయలుదేరిన కార్యకర్తలు.**



**బోయిన్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శనివారం బీసీ హక్కుల కోసం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి జూబ్లీ బస్ స్టేషన్ వైపు యలుదేరారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి బోయిన్ పల్లి ప్రాంతం నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ, బీసీలకు సరైన న్యాయం చేయాలని, తక్షణమే బీసీ జనగణన చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సత్యమూర్తి, రమేష్, సతీష్, రవి పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్లకై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది

**మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే ఆదేశాలతో బీసీల బంద్ కు సంపూర్ణ మద్దతు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం**



**యాచారం, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్నారు. శనివారం తెలంగాణ బీసీల జేఏసీ బంద్ పిలుపు నేపథ్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాలతో బీసీల బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఆ నాయకులు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు బీసీల సమాజ అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. బీసీలంతా విద్యా, ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో నిలదొక్కుకునేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కల్పించేందుకు శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి నివేదించిందని అన్నారు. అయితే ఈ క్రమంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తూ కాలయాపన చేస్తుందని వెంటనే 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేసి రాజ్యాంగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మహిళా సీనియర్ నాయకురాలు అమృత సాగర్, ఏఎంసీ డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, ఆయా గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమం ఇక్కడితో ఆగదు

**తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యం అయిందో.. బీసీ రాజ్యాధికారం కూడా సాధ్యం అవుతుంది.**
**యాచించే దగ్గర కాదు పాలించే దగ్గర ఉంటాం.**
**ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్య ఉద్యమాలు చేద్దాం.**
**మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.**

**శామీర్ పేట్, అక్టోబర్ 18,(ప్రజాజ్యోతి)**బీసీ ఉద్యమం ఇక్కడితో ఆగదనీ,తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యం అయిందో.. బీసీ రాజ్యాధికారం కూడా అదే విదంగా సాధించుకుంటామని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం బీసీ సంఘాల పిలుపు మేరకు జూబ్లీ బస్ స్టేషన్ దగ్గర బందులో పాల్గొన్నారు.బీసీ బంద్ కు మద్దతు పలుకుతూ ఆర్టీసీ కార్మికులు ఉదయం నాలుగు గంటల నుంచి బస్సులను బందు పెట్టారు.కార్మికులు డిపోలకు మాత్రమే పరిమితమయ్యారు. జూబ్లీ బస్ స్టేషన్ డిపోలో డ్రైవర్లు కండక్టర్లు ఆర్టీసీ కార్మికులను కలిసి,తెలంగాణ ఉద్యమంలో సైతం ఆర్టీసీ పాత్ర మరువలేనిధి అని ఆయన అన్నారు. ఆర్టీసీకి దసరా పండుగ అంటే ఎక్కువ డబ్బులు వచ్చేదనీ, అయినా ఉద్యమ సమయంలో దసరా పండుగ సైతం బస్సులు బంద్ పెట్టి



తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రతి ఆర్టీసీ కార్మికులకు పేరుపేరునా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వాలు మారిన ఆర్టీసీ కార్మికుల బ్రతుకులు మాత్రం మారడం లేదని హామీలు ఇవ్వడం తప్ప వాటిని నెరవేర్చడం లేదని వాటి మీద కూడా పోరాటం చేయాలని ఈటల రాజేందర్ ను ఆర్టీసీ కార్మికులు కోరారు.ఆర్టీసీ కార్మికులకు ఎల్లవేళలామద్దతు ఉంటామని ఎంపీ తెలిపారు.

# రిజర్వేషన్లకు అడ్డుపడుతుంది కేంద్ర బిజెపి ప్రభుత్వమే

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ**
**మండల కేంద్రంలో కదం తొక్కిన గళం విప్పిన సిపిఎం**
**బీసీ బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు**
**బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రమే బాధ్యత వహించాలి**
**రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి చట్టం చేయాలి**



**యాచారం, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** 42 శాతం బిసి రిజర్వేషన్లకు కేంద్ర బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతుందని సిపిఎం నాయకులు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీసీల బంధు నేపథ్యంలో శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ఆ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించి కదం తొక్కుతూ గళం విప్పుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం పార్టీ కార్యదర్శి ఆలంపల్లి నరసింహ మాట్లాడారు. విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో నష్టపోయింది బీసీ లేనని వారికి న్యాయం దక్కాలంటే 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే అన్నారు. బీసీల రిజర్వేషన్ల కై ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో సమావేశాలు నిర్వహించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి చట్టం చేయాలన్నారు. రిజర్వేషన్లకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతున్నదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్ అమలు చేయడంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లీగల్ గా ఏకపక్ష ధోరణితో కాకుండా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలను, పార్టీ లను అందరినీ కలుపుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పి. అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య , జంగయ్య, మండల కార్యదర్శి బర్ల మల్లేష్, చందునాయక్, ఫిరాటి వెంకటయ్య, కావలిజగన్, నాయకులు వినోద్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లు 42 శాతంపై కేంద్రం తక్షణమే రాజ్యాంగ సవరణ చెయ్యాలి

**-బీసీ రిజర్వేషన్ల అమలు కొరకు ప్రతి ఒక్కరు పోరాటాలకు సిద్ధం కావాలి**
**-శంషాబాద్ బీసీ సంఘాల నాయకులు**
**- శంషాబాద్ లో పార్టీలకతీతంగా బీసీ బంద్ లో పాల్గొన్న బీసీ నాయకులు**
**- హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిపై ధర్నా, ర్యాలీ**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** బీసీ రిజర్వేషన్లు 42 శాతంపై కేంద్రం తక్షణమే రాజ్యాంగ సవరణ చెయ్యాలని శంషాబాద్ బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని దానికి రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ బీసీ సంఘాల నాయకులు ఇచ్చిన బందు పిలుపుమేరకు శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ బీసీ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ధర్నా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని జీవో నెంబర్ 9 తీసుకురావడం జరిగిందని, కొందరు హైకోర్టుకు వెళ్లడంతో స్టే విధించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్ల ను రాజ్యాంగంలో చట్టచావులను తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. కథానిక సంవత్సరాలుగా బీసీలు రాజకీయంగా అణగదుకుపడ్డారని, జనాభా తమాషా ప్రకారం బీసీలు 52 శాతం ఉన్న కేవలం ఇప్పటివరకు 25 శాతం అమలు చేయడం జరిగిందన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కృషి చేయాలన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఇచ్చిన బందుకు సంపూర్ణ మద్దతు పలకడం చాలా సంతోషమని అన్నారు. ఒకవేళ నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్లు అగుమోలు కాకపోతే పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంధంగూడ విద్యుత్ సబ్ స్టేషన్లో ఏసీబీ అధికారుల సోదాలు

**ట్రాన్స్ ఫార్మర్ నిర్మించడానికి 30 వేల లంచం డిమాండ్**
**ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ అమర్ సింగ్**
**30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ విద్యుత్ ఏఈ అమర్ సింగ్**
**ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు లంచం అడిగిన 1064 పిర్యాదు చేయాలి**
**-ఏసీబీ హైదరాబాద్ సిటీ రేంజ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** 30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు విద్యుత్ ఏఈ పట్టుబడ్డ ఘటన రాజేంద్రనగర్ నియోజకవర్గం గంధం గూడ సబ్ స్టేషన్ లో చోటుచేసుకుంది.ఏసీబీ హైదరాబాద్ సిటీ రేంజ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గంధం గూడ సబ్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్ఫార్మర్ పెట్టాలంటే 30,000 లంచం ఇవ్వాలని గంధం గూడ సబ్ స్టేషన్ ఏఈ అమర్ సింగ్ డిమాండ్ చేశాడని ఫిర్యాదు రావడంతో పూర్తిగా గంధం కూడా సబ్ స్టేషన్ పరిధిలో సమాచారం తీసుకుని శనివారం ఫిర్యాదుదారున్ని డబ్బులతో సబ్ స్టేషన్ లోనికి పంపించడం జరిగిందని ఏయ్ అమర్ సింగ్ తను చేయాల్సిన పనిని చేయకుండా ప్రభుత్వానికి కట్టాల్సిన చాను కాకుండా అధికంగా లంచం ఫిర్యాదుదారు నుండి గంధం గూడ సబ్ స్టేషన్ విద్యుత్ ఏఈ అమర్ సింగ్ 30 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి లేదా, వాట్సాప్ నంబర్ 9440446106కు వాట్సఅప్ ద్వారా కానీ ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# బాలానగర్ ఎసిపి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో వాహనాల తనిఖీ

**- చట్ట విరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికే వాహనాల తనిఖీ**
**- అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాం**
**- ఎసిపి నరేష్ రెడ్డి, సీఐ వెంకటేశం**



**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :** చట్టవ్యతిరిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట సిఐ వెంకటేశం అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో అవుట్ పోస్ట్ సమీపంలో బాలనగర్ ఎసిపి నరేష్ రెడ్డి పర్యవేక్షణలో, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అనంతరం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సిఐ వెంకటేశం మాట్లాడుతూ వాహనాలను తనిఖీ చేసి, వాహన యాజమానులు వాహనానికి సంబంధించిన సరైన పత్రాలతో పాటు, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు లేని వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. ప్రజల భద్రతను నిర్ధారించడానికి, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి ఈ వాహనాల తనికి కార్యక్రమాన్ని చెప్పటినట్టు అన్నారు. ఈ వాహనాల తనకి ద్వారా పాత నేరస్తులను గుర్తించటం, మద్యం, మాదకద్రవ్యాలు, అక్రమ నగదు బదిలీ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచటం, అంతేకాక మాదకద్రవ్యాలు సేవించిన వారిని గుర్తించడం. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే తగిన చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**- పిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ విజయానికి రేపటినుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించనున్నట్టు ఆయన ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు. నియోజవర్గానికి చెందిన పార్టీ నాయకుడు శివ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి కేపీహెచ్బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై శివ చౌదరికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవస్థలను ధ్వంసం చేసి అభివృద్ధి అన్నది లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ రమేష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగ ఆహ్వానించారు. బీసీ రిజర్వేషన్ కు తాము కట్టుబడి ఉన్నామన్నారు. బీసీ బంధుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.



# బీసీల రిజర్వేషన్ కోసం పోరాటం ఆగదు

**బంద్ విజయవంతం చేసిన మేకల సారంగపాణి**





**సికింద్రాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన బీసీ బంద్ లో సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, బౌద్ధనగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి చురుకుగా పాల్గొన్నారు. ప్రజల సహకారంతో ఈ బంద్ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ, “బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రిజర్వేషన్ తప్పనిసరి. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అభివృద్ధి సాధన కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.బీసీ వర్గాల ఐక్యతతోనే సమాన హక్కులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. శాంతియుత పద్ధతిలో బంద్ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మేకల సారంగపాణి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



**ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం డివిజన్లోని ప్రతి బూతులో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు గడపగడపకు చేరేలా వివరించాలని కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు చేసిన మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి రాబోయే ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ లో మెజారిటీ ఓట్లు నమోదు అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు బూతు లెవల్లో దొంగ ఓట్లు నమోదు చేసుకున్న వాటిని బిఆర్ఎస్ నేతలు పట్టుకుని ఎలక్షన్ కమిటీ కూడా ఫిర్యాదు చేశారని, కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో కృషి చేసి బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, సంజీవ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు జరిగిన అన్యాయానికి బీజేపీ నైతిక బాధ్యత వహించాలి

**- హిందూ బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్**

**- సీపీఐ, కాంగ్రెస్, జనసేన, ఏం.ఆర్.పి.ఎస్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బంద్ విజయవంతం**



**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :**బీసీలకు జరిగిన అన్యాయానికి బీజేపీ నైతిక బాధ్యత వహించాలని హిందూ బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ అన్నారు. 122, 126 డివిజన్ పరిధిల లో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లో హిందూ బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ ఆధ్వర్యంలో, బి.సి. హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుబత్ని ప్రవీణ్ అధ్యక్షత న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బి.సి రిజర్వేషన్ కోసం మద్దతుగా పలువురు నాయకులు బందు ఉద్దేశించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణలో అధికారం లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 33 % ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 27% తగ్గించి బీసీలకు ద్రోహం చేసిన ఘనత వహించిన పార్టీగా అవతరించిందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించి శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆ బిల్లును తొక్కి పెట్టి బీసీలకు తీరని ద్రోహం చేశారని తెలిపారు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పు వల్ల బీసీలకు మరింత అన్యాయం జరిగిందని, 50% ఎన్నికలు నిర్వహించవచ్చని, 10% ఈడబ్ల్యూ ఎస్ అమలు అంటూ బీజేపీ ద్వంద్వ వైఖరిని కనబర్చడం సిగ్గు చేటు అన్నారు. సామాజిక ఉద్యమంగా బీసీ రిజర్వేషన్లను సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,చందు, బీసీ మహాసభ రాష్ట్ర కార్యదర్శి భక్తుల రామ్ నర్సయ్య, రాష్ట్ర కోశాధికారి చింతల గారి వెంకటస్వామి, పంతుల మల్లయ్య, యాదగిరి, అంతుల సాయికుమార్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బిక్షపతి నాయి, నారాయణాయ నాయి,మండల కార్యదర్శి కుమ్మరి స్వామి, బి.సి మహా సభ రాష్ట్ర అధ్యక్షులు సంజీవ, ఓబీసీ జాతీయ నాయకులు ఐలయ్య, జనార్ధన్, పల్లె దత్తాత్రేయ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నందగిరి సతీష్, కాంగ్రెస్ 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, పద్మశాలి సంఘం నాయకులు మాయకోటి ప్రభాకర్, బోద రాజు, సోమయ్య, విశ్వకర్మ సంఘం నాయకులు బ్రహ్మానంద చారి, సాగర సంఘం అధ్యక్షులు రామకృష్ణ సాగర్ ఆధ్వర్యంలో సంఘసభ్యులు, ఏం.ఆర్.పి.ఎస్ నాయకులు డప్పు రామస్వామి, తొండ వెంకట, బాబు, మైనారటి నాయకులు సయ్యద్ రషీద్, గోర్ మియా, గొల్ల కూర్మ యాదవ సంఘం నాయకులు చిగురు వెంకటేష్, వీర స్వామి, బి.సి.సంక్షేమ సమితి నాయకులు దొంగ్లి శ్రీనివాస్, మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి రజిత, బాలబోయిన లలిత, కొత్వాల్ సంతోష, జ్యోతి, దొంగ్లి వేణువర్ధన్, ఈశ్వర్, పిల్లి శ్రీనివాస్, హరినాథ్, వెంకటస్వామి సాగర్, శివసాగర్ , సహదేవరెడ్డి తదితరులు వందలాది మంది బందు లో పాల్గొని విజయవంతం చేశారు.

# బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

**-బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)**




**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :** బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలనీ, బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)సభ్యులు తొట్ల పరమేష్, కొహీర్ నాగరాజు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్ అన్నారు. తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ శనివారం చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా కేపీహెచ్ బీ రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. "తెలంగాణలో బీసీ వర్గాల సంక్షేమం కోసం జర్నలిస్టులు ఫ్రంట్ లైన్లో పనిచేసి సాధించిన విజయాలు గుర్తించాలన్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ సాధనానికి కూడా ఇదే కృషి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ లు నామాల శ్రీధర్, శ్రీకాంత్, గాదె లక్ష్మణ్ గౌడ్, కిషోర్, భాస్కర్ చారి, నరసింహ, శంకర్, గోపీకురుమ, చంద్రశేఖర్, రాము, హరి, వెంకటేష్, నాగరాజు, ప్రవీణ్, హేమంత్, నవీన్, మహేందర్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసే వరకు పోరాడుతాం

### వివేకానందనగర్ ప్రధాన రహదారిని దిగ్బంధం చేసిన బిసి జేఏసీ నాయకులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** తెలంగాణా బీసీ జేఏసి ఇచ్చిన తెలంగాణా బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ ల బీసీ జేఏసి ఆధ్వర్యంలో వివేకానంద నగర్ వద్ద గల నేషనల్ హైవే ను దిగబందించడం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నా బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నా మౌనంగా ఉన్నామని అన్నారు. 42% బిసి రిజర్వేషన్లను అమలు చెయ్యకపోతే తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని అన్నారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాబోతోంది, బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా న్యాయపరమైన చిక్కులు తెంచి అమలయ్యే విధంగా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించాలని అన్నారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధి తో పనిచేయాలని మేము డిమాండ్ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, ఏకాంత్ గౌడ్, జిల్లా గణేష్, శివశంకర్ నేత,తెల్ల హరికృష్ణ, వంశీ కృష్ణ, నామాల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర, రేపన రాజు, లక్ష్మణ్ , సాయి, అరుణ్, లాలన్, తిరునగరి శ్రీనివాస్, రాందాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ 42% రిజర్వేషన్ సాధనకై బోయిన్ పల్లి అంబేద్కర్ మార్కెట్లో ధర్నా...



**బోయిన్ పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**బీసీ కులాలకు 42% రిజర్వేషన్ సాధనకై బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బీసీ రాష్ట్ర బంద్ సందర్భంగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జ్ ఇటుక శ్రీ కిషన్ మాదిగ, కో-ఇన్‌చార్జ్ మంద మధుకర్ మాదిగ, ఉపాధ్యక్షుడు బ్యాగరి నరసింహ, ప్రవీణ్ మధు, 119 డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీను, రాజు గౌడ్, బోయిన్‌పల్లి రిటైల్ మార్కెట్ ప్రెసిడెంట్ మక్కల అశోక్, లింగం, పోచయ్య, సంపత్, అనిల్, శీను, గట్టయ్య తదితర బీసీ సంఘాల నాయకుల పాల్గొన్నారు.

# రోగ నిరోధానికి ఉపయోగించే ఔషధలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ల సలహాల మేరకే ప్రజలు అవసరమైన ఔషధాలను తీసుకోవాలి**

**డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వడం చట్ట విరుద్ధం**

**రంగరెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** రోగ నిరోధానికి ఉపయోగించే ఔషధలపై ప్రజలు అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలంటూ శుక్రవారం రంగరెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ,వైద్యుల సలహా మేరకు తమకు అవసరమైన ఔషధాలను మాత్రమే వాడకుండా ఇష్టం వచ్చినట్లు ఔషధాలను వాడి ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. మోతాదుకు మించి ఔషధాలు వాడినట్లయితే కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. క్లిష్ట సమయాల్లో, సర్జరీలలో ఉపయోగించే మందులు మత్తును కలిగిస్తాయి .వాటిని ఎవరైనా అనవసరంగా వాడినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మందుల షాపుల యాజమాన్యాలు సైతం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వడం గానీ ఒకే ప్రిస్క్రిప్షన్ పై పలుమార్లు మందులు ఇవ్వడం అనేది చట్ట విరుద్ధం .మత్తు మందుల తయారీ , మందుల అక్రమ రవాణా, గర్భస్రావ కిట్లు అమ్మకం, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగించే ఔషధాల అక్రమ అమ్మకం, ఔషధాలకు సంబంధించి ఏమైనా ఇతర చట్ట విరుద్ధ కార్యక్రమాలు ప్రజలు దృష్టికి వచ్చినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1800- 599- 6969 కు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అన్ని పని దినాలలో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ మెయిల్ dcatelangana@gmail. com కు అదేవిధంగా సంబంధిత డ్రగ్ ఇన్స్పెక్టర్ లేదా అసిస్టెంట్ డైరెక్టర్ కు నేరుగా తెలియజేయుచున్నారు అందుకు సంప్రదింపు నెంబర్లు వారి అధికారిక వెబ్సైట్లో . http://dca.telangana.gov.in//keycntacts.php కి సైతం మీ సమాచారాన్ని అందించవచ్చున్నారు. సమాచారం ఇచ్చిన ప్రజల యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజల సహకారంతో తెలంగాణలో చట్ట విరుద్ధమైన మత్తుమందుల(ప్రిస్క్రిప్షన్ మందుల) తయారీ మరియు విక్రయాన్ని అరికట్టవచ్చున్నారు. అదేవిధంగా మత్తుమందుల వ్యసన వల్ల కలిగే ప్రమాదాల నుండి మాన సమాజాన్ని రక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ సందర్భంగా %ావవ ఱ,శ్రీజూ ఱ,ఖుజవ ాఱజవం% అనే నినాదాన్ని ఇచ్చారు.

# బేసిక్స్ టు అడ్వాన్సెస్ ఇన్ ఎయిర్‌వే, బ్రీతింగ్ వర్క్‌షాప్ ను నిర్వహించిన కేర్ హాస్పిటల్స్

**-ప్రాణాలను కాపాడే కీలక నైపుణ్యాలను వైద్యులకు అందించడమే లక్ష్యం**



**హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** : అత్యవసర, క్లిష్టమైన వైద్య సంరక్షణలో కీలక నైపుణ్యాలను వైద్యులకు అందించి, వారిని మరింత శక్తివంతం చేయాలనే లక్ష్యంతో కేర్ హాస్పిటల్స్, సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా సహకారంతో 'బేసిక్స్ టు అడ్వాన్సెస్ ఇన్ ఎయిర్‌వే, బ్రీతింగ్ వర్క్‌షాప్'ను నిర్వహించిందని కేర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం జోనల్ హెచ్ఓడి, అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్ వర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి, కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ పాల్గొని మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే ఈ కార్యక్రమం ద్వారా వైద్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఎయిర్‌వే నిర్వహణ, శ్వాసకోశ మద్దతు వంటి అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన కీలక నైపుణ్యాలను అభ్యసించారని తెలిపారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో రోగుల శ్వాస నిర్వహణలో తాజా పద్ధతులు, ప్రోటోకాల్‌లపై అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యం అన్నారు. అత్యవసర, క్రిటికల్ కేర్ వైద్యులు, అనస్థీషియా నిపుణులు, ఇంటెన్సివిస్టులు, రెసిడెంట్లకు ఉపయోగపడేలా రూపొందించ బడిందన్నారు. ప్రత్యక్ష ప్రదర్శనలు, అనుకరణ ఆధారిత శిక్షణ, నిపుణుల మార్గదర్శక చర్చల ద్వారా అధునాతన స్థాయి వరకు జ్ఞానాన్ని అందించారని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై బిజెపి కేంద్ర ప్రభుత్వ కాలయాపన

**సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల నాయకులు**

**బీసీ రిజర్వేషన్లపై అసలు దోషి బిజెపినే**

**రిజర్వేషన్లను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్న బిజెపి**

**రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి**



**యాచారం, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**: బీసీ రిజర్వేషన్లపై అసలు దోషి బీజేపీయే అని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల నాయకులు. అన్నారు. బీసీ బంద్ నేపథ్యంలో తుర్కయంజాల్ లో ప్రజా సంఘాలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల మున్సిపల్ కార్యదర్శులు అధ్యక్షులు డి.కిషన్, ఒరుగంటి యాదయ్య, కొత్తకురుమ మంగమ్మ, శివకుమార్, పట్నం రమేష్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం సముచితమైనదని భావించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఏ నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి న్యాయస్థానాలపై మోపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. బంద్ లో పాల్గొనే నైతిక అర్హత బీజేపీకి లేదన్నారు. బీసీ రిజర్వేషన్లను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్న బిజెపి, ఏ ఉద్దేశంతో బంద్ లో పాల్గొంటుందో తెలంగాణ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేలా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కాకుమాను సునీల్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, మేతర దర్శన్, సిపిఎం నాయకులు కే అరుణ్ కుమార్, ఎం సత్యనారాయణ, జే ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలు కై బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ విజయవంతం..

**జూబ్లీ బస్ స్టాండ్ వద్ద బీజేపీ నాయకుల నిరసన...**

**బిసి తెలంగాణ బంద్ లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్..**



**బోయిన పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** బీసీ కులాలకు 42% రిజర్వేషన్ల అమలుకై బీసీ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బీసీ రాష్ట్ర బంద్ కు సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జూబ్లీ బస్ స్టాండ్ వద్ద బస్సులు బయలు దేరకుండా బీజేపీ నాయకులు నిరసన తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, “బీసీలకు న్యాయం చేసే ధైర్యం ప్రభుత్వానికి లేదు. బీసీలను మోసం చేయడం రాజకీయంగా మారింది. 52% ఉన్న బీసీల సంఖ్యను ప్రభుత్వం 42%గా చూపిస్తోంది. నా మాటలు అబద్ధమైతే రాజకీయాల నుండి తప్పుకుంటా ,” అన్నారు.అలాగే, “తమిళనాడు నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసింది. తెలంగాణలో కూడా అదే విధంగా అమలు చేయాలి. బీసీలకు చట్ట సభల్లోనూ 42% రిజర్వేషన్లు రావాల్సిందే,” అని డిమాండ్ చేశారు.“ఇది కేవలం బంద్ కాదు, బీసీ చైతన్య యాత్ర ప్రారంభం. బీసీ రాజ్యాధికార సాధన వరకు ఈ పోరాటం ఆగదు. మే మెంతో మా కంత కావాలి” అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీసీ జేఏసీ ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కంటోన్మెంట్ ప్రాంత బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో రోడ్డుకు అడ్డంగా తాగుబోతు దృశ్యలు

**- తాగిన మైకల్లో రోడ్డు అడ్డంగా నిద్రిస్తున్న తాగుబోతులు**

**- రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులకు తాగుబోతుల నుండి కష్టాలు**

**సికింద్రాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** అత్యంత రద్దీగా ఉండే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు ప్రతి రోజూ వేల సంఖ్యలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు వస్తుంటారు. అయితే రైల్వే స్టేషన్ చుట్టు పక్కల ఇటీవల కాలంలో తాగుబోతుల కేంద్రంగా మారిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైల్వే స్టేషన్ చుట్టు పక్కల వీధుల్లో ప్రతిరోజూ మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు రోడ్ల మధ్యే పండుకొని నిద్రించే దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రయాణికులు స్టేషన్‌లోకి రాకపోకలు చేసే సమయంలో ఈ తాగుబోతుల వల్ల తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారని ప్రజలు చెబుతున్నారు. మద్యం మత్తులో రోడ్డు పై పడుకున్న వారిని వాహనాలు ఢీకొట్టే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇలాంటి దృశ్యాల ను అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం అవుతోంది. ప్రతి రోజు ఇలాంటి దృశ్యాలు చూడడం మామూలు విషయమైపోయింది. ఎవరికీ భయం లేదు, పోలీసులు కూడా పట్టించుకోవడం లేదు” అని అక్కడి



వ్యాపారులు తెలిపారు.రైల్వే స్టేషన్ చుట్టుపక్కల ఉన్న ఈ పరిస్థితి కారణంగా నగర ప్రతిష్ఠ దెబ్బతింటోందని, ప్రయాణికుల భద్రత కోసం తాగుబోతుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వ్యాపార వర్గాలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ విజయవంతం

**షాబాద్ మండలం కేంద్రంలో ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు, జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణయ్య ఆధ్వర్యంలో షాబాద్ మండల కేంద్రంలో బీసీ సేన విజయవంతంగా బంద్ నిర్వహించడం జరిగింది**

**- 44 కంది హైవే లింక్ జాతీయ రహదారిపై దాదాపు రెండు గంటల పాటు బందు నిర్వహించడం జరిగింది ఎక్కడికక్కడ స్తంభించిన వాహనాలు బస్సులు, లారీలు**

**కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీలు, బీజేపీ పార్టీలు ఒకవైపు ధర్నా**

**కుల సంఘాల ఆధ్వర్యంలో బీసీ సేన ఒకవైపు సంపూర్ణంగా బంద్ విజయవంతం చేసిన బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ**

**షాబాద్ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)** అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, బీసీల కోసం 40 సంవత్సరాల నుంచి పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఫోటో ధర్నా నిర్వహించడం సిగ్గుచేటు అగ్రకులాల మోచేతి నీళ్లు తాగుతూ నామమాత్రంగా బీసీలను మోసం చేసే విధంగా ధర్నా నిర్వహించడం చాలా సిగ్గుచేటు,బీసీల దేవుడు ఆర్ కృష్ణయ్య ఫోటో వేయకుండా ధర్నా నిర్వహించడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య ఎంతో కష్టపడి ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించిన చారి కి అజయ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన బిసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, గత 25 సంవత్సరాల నుంచి ఆరు కృష్ణయ్య ఆదేశాల మేరకు ప్రతి గ్రామ గ్రామాన బీసీలను కాపాడుకుంటూ ఎవరికి ఎంత ప్రాబ్లమ్ ఉన్న బీసీలను కాపాడుకుంటూ వస్తున్నాను ప్రతి గ్రామంలో ప్రతి బీసీ కి తెలుసు నేను ఎంత కష్టపడ్డానో, అన్నా నాకు ప్రాబ్లం ఉంది అంటే ఎవరికైనా నేను ముందుండి సహాయం చేశాను ఈరోజు ఈ బీసీసీలను తొక్కడానికి అగ్రకులాల వాళ్లు ప్రతి గ్రామం గ్రామాన బీసీలను అణగదొక్కడానికి ప్రయత్నం చేస్తున్నారు ఎందుకు అంటున్నాను అంటే ఈరోజు 40 సంవత్సరాల నుంచి అలుపెరుగని నాయకుడిగా పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘాల నేత రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య బీసీలకు 42



శాతం రిజర్వేషన్ కావాలని 40 సంవత్సరాల నుంచి ప్రయత్నం చేస్తున్నటువంటి ఆర్ కృష్ణయ్య గారి ఫోటో వేయకుండా బీసీ రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తున్నామంటూ బీసీలను మభ్యపెడుతూ ఇంకా బీసీలను మోసం చేస్తున్న నాయకులను నేను నా కళ్ళారా చూస్తున్నాను, ఆర్ కృష్ణయ్య గారి ఫోటో వేస్తే అగ్రకులాల వాళ్లు మాకు రాజకీయంలో పదవులు ఇవ్వరు అని భయపడుతూ బీసీలను మభ్యపెడుతున్నారు అటువంటి నాయకులు మనకు అవసరమా అని నేను ప్రశ్నిస్తున్నాను ఇప్పటికైనా మేలుకొని బీసీ నాయకులు 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో వచ్చేంతవరకు పోరాటం చేయాలని ప్రతి బీసీ నాయకునికి గ్రామ గ్రామాన కమిటీలు వేసి గ్రామంలో విన్నవించుకుంటున్నాము ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకపోతే ఇంకా ఎప్పుడు రాదని, ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చేంత వరకు పోరాటం ఆగదు, స్వచ్ఛందంగా బీసీసీలలో గ్రామ గ్రామాన కమిటీలు వేసి తండోపతండాలుగా విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా అనిపిస్తుంది రానున్న కాలంలో బీసీ సేన అధికారంలోకి రాబోతుంది రాజకీయ పార్టీలకు అతీతంగా మన బీసీ సేన ముందుకెళుతుంది రాబోయే ఎలక్షన్ లో బీసీ సేన అధికారంలోకి రాబోతుంది ప్రతి బీసీ నాయకునికి అండగా ఉండి సమాజంలో ముందుకు పోయే విధంగా తయారవుతుంది అని సభాముఖంగా తెలియజేస్తున్నాను అని జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ బీసీ నాయకులకు తెలిపారుఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, వివిద్ద సంఘాల నాయకులు, బీసీ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పంట పొలాలలోకి కలుషితమైన నీరు వదులుతున్న భాస్కర యజమాన్యం

**- విషపూరితమైన నీరు తాగి రెండు లేగ దూడలు మృతి**

**మొయినాబాద్, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)** విషపూరితమైన నీరు త్రాగడం వలన రెండు లేక దూడలు మృతి చెందిన ఈ సంఘటన మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గల గ్రామ రెవెన్యూలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...భాస్కర యజమాన్యం గల ఎస్, టి ,పి నీరు మొత్తం పక్కన ఉన్న 225,226 సర్వేనెంబర్ భూములలో రైతులు పంటలు పండించుకుంటారు. కావలి పద్మయ్య రైతు పాడి ఆవులు పాల ఉత్పత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆ రైతు భాస్కర యజమాన్యం విషపూరితమైన నీరు, రైతుల భూములకు వదలడం వల్ల, పద్మయ్య అనే రైతు,రెండు లేగలు విషపూరితమై న నీరు త్రాగి మృత్యువాతపడ్డాయి. చనిపోయిన లేగదూడలను చూసి గుండెలు పగిలే విధంగా బాధతో కుమిలి కుమిలి కంటతడిపెట్టాడు. లేగ దూడలు మృత్యువాతపడ్డాయనే బాధతో ఆ రైతు పద్మయ్య లేగ దూడలు చనిపోయిన రోజు నుండి బాధతో ఆహారం తీసుకోవడం లేదు అని పద్మయ కుమారుడు సుభాష్



# బీసీ సేన ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

**42% బిసి రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా బందుకు భారీగా తరలివచ్చిన బీసీ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నాయకులు**



**షాబాద్ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో బీసీ సేన మండల అధ్యక్షులు దయాకర చారి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు బర్కా కృష్ణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్ యువజన అధ్యక్షులు అజయ్ కుమార్ మండల ఉపాధ్యక్షులు వీరంపల్లి బాలరాజ్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బరక కృష్ణ మాట్లాడుతూ బీసీలు తమ హక్కులను కాపాడుకోవడానికి 42% బిల్లుకు మద్దతుగా బందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఆర్ కృష్ణ అన్న గత 40 సంవత్సరాలుగా బీసీ ఉద్యమంలో ఉంటూ బీసీల హక్కుల కొరకు పోరాడుతూ నేడు బిసిఐకే వేదిక చైర్మన్గా బందుకు పిలుపునివ్వడం జరిగింది ఇందులో భాగంగానే షాబాద్ మండల కేంద్రంలో దుకాణాలను బందు జయించి రాస్తారోకో నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును అమలు చేయాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మీద ఉన్నప్పటికీ ఆ పార్టీ లే బందులో పాల్గొని నిరసనలు తెలపడం విడ్డూరంగా ఉందన్నారు రాజ్యాధికారం వారి చేతిలో ఉన్నది కాబట్టి వారు చిత్తశుద్ధితో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన బిల్లును అమలు చేయవలసిన బాధ్యత ఇరు ప్రభుత్వాలపై ఉందన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ బీసీలకు 33 శాతం ఉన్న రిజర్వేషన్ను 23 శాతానికి తెచ్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీది అని విమర్శించారు అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గనను నిర్వహించి అన్నారు బీసీల అభ్యున్నతికి పాల్పడతామంటూనే ఈ రాష్ట్రంలో 56% ఉన్న బీసీల కు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రిజర్వేషన్ కు మద్దతు పలికారు కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రాజ్యాంగ విరుద్ధంగా ఉండడంతో బీసీ రిజర్వేషన్లను కోర్టులో వేయించి ఆ బాస్ పాలు చేస్తున్నారన్నారు మరి బీసీలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయవలసిన అవసరం ఉన్నది అది కేంద్ర ప్రభుత్వంలో కాబట్టి బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు రాష్ట్ర ప్రభుత్వం అందరూ బీసీ రిజర్వేషన్లను బీసీ బిల్లును చట్టబద్ధత కల్పించడానికి తమ కృషి చేయాలన్నారు లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ వివాదం మరో తెలంగాణ నినాదంగా మారుతుంది అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బీసీ రిజర్వేషన్లను అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నారు లేని పక్షంలో ఈ రాజకీయ పార్టీలకు బీసీ ఎస్సీ ఎస్టీలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో జత చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మాజీ సర్పంచ్ బోకుల లింగం మొలగల మల్లేష్ కుమ్మరి శీను సత్యనారాయణ చారి మహేందర్ విఠలయ్య మల్లేష్ ప్రభాకర్ శ్రీశైలం కార్యదర్శి శివకుమార్ మాణిక్యం కృష్ణ మాధవాచారి శ్రీనివాస్ ఆర్.ఎం.పి ప్రసాద్ రమేష్ హరి చరణ్ పి మల్లేష్ కావలి నరసింహులు జైపాల్ అబ్బాస్ ప్రభాకర్ చారి బబ్లు చారి ఎం జంగయ్య జక్కంపేట ఆంజనేయులు

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

**వారాసిగూడలో అనుమతులు లేని భవనం సీజ్**

**అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు**

**టౌన్ ప్లానింగ్ అధికారుల హెచ్చరిక**



**సికింద్రాబాద్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**సికింద్రాబాద్ సర్కిల్%-%29 పరిధిలో అనధికార నిర్మాణాల పై అధికారులు దండయాత్ర కొనసాగిస్తున్నారు. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ , టౌన్ ప్లానింగ్ విభాగం సంయుక్త బృందం వారసిగూడలోని హౌస్ నం. 12-11-236/1 వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేశారు. ఈ అక్రమ నిర్మాణ ల చర్యలో ఏసీపీ పవని, సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్ రావు, అలాగే టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలో అనధికార నిర్మాణాల పై ఇలాంటి కఠిన చర్యలు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలు చట్టబద్ధమైన అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టాలని అధికారులు హెచ్చరించారు. అనధికార నిర్మాణాలను గుర్తించి కూల్చివేయడం, సీజ్ చేయడం వంటి చర్యలు రాబోయే రోజుల్లో మరింత వేగవంతం చేయనున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు .

# భాస్కర లా - కళాశాలలో జాతీయ మూట్ కోర్ట్ కాంపిటీషన్






**మొయినాబాద్:అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** మూట్ కోర్టులు భవిష్యత్ న్యాయవాదుల కలయికలో ముఖ్యపాత్ర పోషిస్తాయని లా- ప్రొఫెసర్ టి.విజయలక్ష్మీ అన్నారు. భాస్కర్ లా కళాశాలలో గూగుల్ మీట్ ప్లాట్ ఫామ్ ల ద్వారా భాస్కర్ మెమోరియల్ నేషనల్ మూట్ కోర్టు కాంఫిటీషన్ -2025 ప్రిలిమీనరీ రౌండ్ - 1,2 షెషన్లను వర్చువల్ మోడ్లో నిర్వహించారు. ఈ కార్యక్రవ ానికి మాజీ న్యాయ మూర్తి డాక్టర్ ఎ. వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి లా - ప్రొఫెసర్ బి. విజయలక్ష్మీ హాజరై మాట్లాడారు. మన జీవితంలో పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తగిన వాతావరణం లేకుండా మంచి జీవితం లేదనన్నారు. నేటి ప్రపంచంలో క్లీనికల్ లీగల్ ఎడ్యుకేష న్లో భాగమైన మూట్ కోర్టులు భవిష్యత్ న్యాయవాదుల కలయికలో ముఖ్యమైన పాత్రగా పోషిసాయని తెలిపారు. దేశవాప్తంగా ఇరవై ఆరు జట్లు ప్రాథమిక రౌండ్ -1, 2లో పాల్గొన్నాయి. పోటీలో మూట్ ప్రతిపాదన యొక్క రెండు వైపులా ప్రాతి నిధ్యం వహిం చడం, విశ్లేషణాత్మక తార్కిక నైపుణ్యాలను పరీక్షించడం, పరిశోధన చతురతను విస్తరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రిన్సిపాల్ పీజీసీఎల్ డాక్టర్ టి. అపర్ణ, ఉస్మానియా విశ్వవిద్యాలయం అదనపు కంట్రోలర్ పరీక్షల డాక్టర్ డి. రాధిక యాదవ్, సెషన్లోని ప్రముఖులు, జీబీఈఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్. సంజయ్ , కార్యదర్శి కృష్ణారావు ,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం

**సాళ్వ చారి కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో చేపట్టిన రాష్ట్ర బీసీ బంద్ శనివారం ఎల్బీనగర్ చౌరస్తా వద్ద విజయవంతమైంది. కాంగ్రెస్ బీ ఆర్ఎస్, బిజెపి, సిపిఐలతో పాటు పార్టీలు బంద్కు సంపూర్ణ మద్దతు ఇచ్చాయి. ఈ సందర్భంగా సాళ్వ చారి కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుమాట్లాడుతూ చట్టసభలలో 42 శాతం వచ్చేంతవరకు మా ఉద్యమం ఆగదని ఈ సందర్భంగా అన్నారు జనాభా దామాషా ప్రకారం మేం ఎంతో మాకు అంత వాటా దక్కాలని అన్నారు అనంతరం భారీ ర్యాలీలో పాల్గొని వ్యాపార వాణిజ్య సంస్థలు, హెూటల్లు స్వచ్ఛందంగా మూసి ఉంచారు. ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపార వాణిజ్య సంస్థలకు ఆయా పార్టీల నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# మోమిన్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**ముఖ్య అతిథిగా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ చామల రఘుపతి రెడ్డి**



**మోమిన్‌పేట్అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండల కేంద్రంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిడం జరిగింది. ఈ సమావేశంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, రాబోయే ఎన్నికల వ్యూహాలపై నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ తాత్విక విలువలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు.పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడం, రైతులు, కార్మికుల హక్కుల కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అలాగే ఈ రెండు సంవత్సరాల కాలంలో పార్టీ అమలు చేసిన పథకాలు మరియు భవిష్యత్తు లో అమలు చేసే పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, మోమిన్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెశంకర్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల సిరాజుద్దీన్, చేవెళ్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ఇన్చార్జి సోమవారం రవి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ ఉపాధ్యక్షులు బందయ్య, నాయకులు మహంత్ స్వామి, రాజ్ కుమార్, విద్యా సాగర్ మోహన్, కాశీనాథ్ ,లాయక్ అలీ ,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

**ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులు అందజేసిన మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్**



**బషీరాబాద్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలోని అజయ్ ప్రసాద్ నివాసంలో శనివారం రోజు ఇందిరమ్మ పథకంలో భాగంగా మంజూరైన ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ చేతులు మీదుగా లబ్ధిదారులకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో బషీరాబాద్ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారికి కూడా ఎమ్మెల్యే సహకారంతో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేటట్లు చూస్తామని పేర్కొన్నారు కార్యక్రమములో ఆర్.ఎం.పి నర్సింలు, సంతోష్ కుమార్ , రియాజ్,నరేష్,ఇషాక్, రాము, నారాయణ ఇండ్ల లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి కలిసిన యువ నాయకుడు మణికంఠ రెడ్డి,

ధారూర్ అక్టోబర్ 18( ప్రజా జ్యోతి)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శనివారం ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్ - నిజామాబాద్ బీజేపీ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ధారూర్ మండల బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు మణికంఠ రెడ్డి,జూబ్లీహిల్స్ లోని సిఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## బందులో పాల్గొన్న కాంగ్రెస్  బిఆర్ఎస్ పార్టీలు



**బషీరాబాద్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శనివారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర వివేకానంద కూడలి దగ్గర కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు, బీసీ జేఏసీ నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకై బందులో పాల్గొని సంపూర్ణ మద్దతు పలికిన ప్రజా ప్రతినిధులు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని ర్యాలీ కార్యక్రమం నిర్వహించి బంద్ విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ ఎస్ వెంకటేష్ మహారాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహులు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, ఏం సి డైరెక్టర్ నరేష్ మునీర్ రాము నాయక్, మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్ ,మాజీ ఎంపిటిసి ఉల్లప్ప, సాయిలు గౌడ్ పవన్ ఠాకూర్, మాజీ వార్డ్ మెంబర్ సిద్దు, తిరుపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ ప్రాంతం పరిశీలన



**బషీరాబాద్ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో ఉన్న పలు ఇసుక రీచ్ ప్రాంతాలను శనివారం రోజు తాండూర్ మైనింగ్ ఆర్ఐ నిర్మల ఆర్ అండ్ బి అధికారులు నవాంగ్గి, జీవన్గి, ఇందర్ చెడ్ కాగ్న నది ఇసుక రీచ్ లను ప్రభుత్వ పనులకు ఇందిరమ్మ ఇండ్లకు అవసరం ఉన్నది కాబట్టి ఇసుక రీచ్ ఏ ప్రాంతం నుంచి ఇసుక తీసుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని పరిశీలించడం జరిగింది. ఇట్టి నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపిస్తామని అన్నారు. వీరు వెంట బషీరాబాద్ ఆర్ఐ నాగార్జున రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య, రికార్డ్ అసిస్టెంట్ మున్నప్ప తదితరులు పాల్గొన్నారు.



# బిసిలకు 42% రిజర్వేషన్లు వెంటనే కల్పించాలి





**దోమ అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి ) :** తెలంగాణా రాష్ట్రంలో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ క్రిష్ణయ్య రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడంతో శనివారం నాడు బిసి సంఘాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పాఠశాలలను బంద్ చేశారు,అదేవిధంగా ఆర్టీసీ బస్సులు ను నిలిపివేశారు.దోమ మండల కేంద్రంలోని చౌరస్తా దగ్గర మండలంలోని అన్ని బిసి సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు ధర్నా చేయడం జరిగింది.బిసిలకు 42% రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని,బిసిల ఐక్యత వర్ధిల్లాలని,మనమెంతో మనకెంతా అని నినాదాలిచ్చారు .ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసి లక్ష్మయ్య ముదిరాజ్ మాట్లాడుతూ..రాష్ట్ర జనాభా లో అత్యధికంగా బిసిలకు విధ్య,ఉద్యోగ,రాజకీయ పరంగా 42% రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని అన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో వెంటనే బిల్లు పెట్టి ఆమోదించాలన్నారు.ఈ బిసి రిజర్వేషన్లు సాధించుకోవడానికి ముందు ముందు పోరాటం ఉధృతం చేస్తామన్నారు.అదేవిధంగా దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేసింది దాని ప్రకారమే జనాభా ప్రాతిపదికన బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని శాసన సభలో తీర్మానం చేసి అన్ని పక్షాల మద్దతు తీసుకొని జీవో తీసుకొచ్చి గవర్నర్ ఆమోదం కొరకు పంపించిందన్నారు .కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తాత్సర్యం చేస్తుందన్నారు.కావున బిసిలందరూ ఏకమై ఈ పోరాటాన్ని ఉధృతం చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకుకొస్తే బిసిలకు 42% రిజర్వేషన్లు సాధించుకోవచ్చు అన్నారు.అనంతరం బంగ్లా యాదయ్య గౌడ్,రమేష్ గౌడ్ మాట్లాడుతూ..బిసిలకు చట్ట సభలో 42% రిజర్వేషన్లు సాధించుకోని రాజ్యాధికారం చేపట్టినప్పుడే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు.అనంతరం దోమ పిఏసియస్ చైర్మన్ యాదవరెడ్డి మాట్లాడుతూ..మేము రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారము అయిన కూడా బీసీలకు జనాభా దామాష ప్రకారం 42% రిజర్వేషన్ కల్పించాలని మేము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాము. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడానికి కృత నిశ్చయంతో పనిచేస్తుంది అన్నారు.అనంతరం దోమ మండల బిసి సంఘం అధ్యక్షులు బోయిని గోవర్ధన్ మాట్లాడుతూ..బిసిలకు 42% రిజర్వేషన్లు సాధించుకోవడానికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి 8 మంది



ఎంపీలు మరియు కాంగ్రెస్ ఎంపీలు మరియు బీఆర్ఎస్ పార్టీ అందరూ కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ రిజర్వేషన్లు సాధించుకోవాలని అన్నారు.అనంతరం చందు ముదిరాజ్ మాట్లాడుతూ..మనలో ఎన్ని పార్టీలు ఉన్నా మనలో మనం కొట్లాడకుండా అందరూ ఐక్యతగా ముందుకెళ్లి బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.అనంతరం గోపాల్ ముదిరాజు మాట్లాడుతూ..రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిన లెక్కల ప్రకారం బీసీలు 57% ఉన్నారు కావున జనాభా ప్రాతిపదికన వారికి ఇప్పుడున్న 22% సరిపోదని బీసీలకు న్యాయం చేయడానికి 42% రిజర్వేషన్లు కల్పించాలని చెప్పి ఉద్దేశంతోఅసెంబ్లీలో తీర్మానం చేసి ఒక జీవో తీసుకురావడం జరిగింది,కానీ హైకోర్టు సుప్రీంకోర్టు ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోనిది అని మీరే తేల్చుకోవాలని చెప్పిందన్నారు. కావున ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి  ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి అయిన సరే రాష్ట్రంలోనే కాదు దేశంలో అంతా కూడా బీసీలకు జనాభా ప్రాతిపదికన బిసిలకు 42% రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో కల్పించాలన్నారు.ఈ రిజర్వేషన్లు సాధించుకోవడానికి బిసి లో వున్న 92 కులాలు అన్ని కూడా తెలంగాణా పోరాటం ఏవిధంగా చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామో అదేవిధంగా బీసీలు ఏకమై 42% రిజర్వేషన్లు సాధించుకోవలన్నారు.ఈ కార్యక్రమం లో మండలంలోని అన్ని బిసి సంఘాల నాయకులు అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లి మార్కెట్ పండుగ సందడి కట్టిపడేస్తోంది..



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** దీపావళి పండుగ సందర్భంగా బోయిన్‌పల్లి మార్కెట్‌లో రంగురంగుల బొమ్మల ప్రదర్శన, అమ్మకాలు సందడిగా కొనసాగుతున్నాయి. పండుగ వాతావరణంలో చిన్నారులు, మహిళలు, కుటుంబాలతో కలిసి స్థానికులు భారీగా బొమ్మలు కొనుగోలు చేస్తున్నారు.వివిధ దేవతా విగ్రహాలు, సాంప్రదాయ కుంకుమబొమ్మలు, పూలమాలలు, అలంకరణ వస్తువులతో బొమ్మల బజార్ ఆకర్షణగా నిలుస్తోంది. పూజా కార్యక్రమాలకు ఉపయోగించే మట్టి, ప్లాస్టర్ విగ్రహాలు, రంగురంగుల దీపాలు, కళాత్మక హస్తకళలతో తయారైన వస్తువులను మహిళా వ్యాపారులు పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారు.



